

# అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు : 04


# అంగరంగ వైభవంగా శ్రీజోడు లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవం

- దిక్కులు పెక్కుటిల్లేలా ఓం నమఃశివాయ అంటూ భక్తులు ముక్తకంఠంతో శివనామాస్మరణం
- కోరిన వారి కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి..





శ్రీజడు లింగాల సంగమేశ్వరస్వామి రథాన్ని లాగుతున్న భక్తాదులు

**కూడేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

కూడేరు గ్రామంలో దక్షిణ భారతదేశంలోనే మహా పుణ్యక్షేత్రమైన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నిజరూప పార్వతీ పరమేశ్వరులుగా ప్రత్యక్ష దైవముగా పిలవబడి, నమ్ముకున్న భక్తుల కోర్కెల నెరవేర్చే కొంగు బంగారం శ్రీ సంగమేశ్వర స్వామిని భక్తాదుల నమ్మకం. శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శివనామస్మరణ చేస్తూ నూతనంగా తయారు చేసిన రథాన్ని లాగుటకు ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. నూతన రథం నిర్మాణం కొరకు అధిక సంఖ్యలలో విరాళాలు అందజేసిన అన్ని గ్రామాల దాతలకు, నూతన రథం నిర్మాణం కొరకు అహర్నిశలు కష్టపడిన ఆచార్యులకు, కార్యనిర్వహకులకు, జిల్లా మండల దేవాదాయ శాఖ అధికారులకు భక్తులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందించారు. శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రథోత్సవంలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిఐ రాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును నిర్వహించారు.

# దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ రెండు చేస్తా....

- ప్రజలకు బాధ్యతాయుతంగా పనిచేస్తా...కష్టకాలంలో అండగా నిలిచిన ఎవరిని మరువను....
- ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ వైకాపా పాలనలో ఇబ్బందులు పడ్డవారికి తొలి ప్రాధాన్యత
- కుటుంబ సాధికార సారథిగా ఉన్నవారికే పదవులు - వైకాపా వారికి సహకరిస్తే సహించను..

కార్యకర్తలను చిన్నచూపు చూస్తే ఉపేక్షించేది లేదు.- టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీలో
- ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

ఐదేళ్ల వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నరకం చూపిన రాక్షసుల భరతం పడతానని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. పార్టీకి కష్టకాలంలో అండగా ఉంటూ కేసులకు భయపడక వీరోచితంగా పోరాడిన ప్రతి కార్యకర్తను తప్పక ఆదుకొంటానని అభయమించ్చారు. పట్టణంలోని సీతారామాంజినేయ కళ్యాణమంటపంలో శనివారం నిర్వహించిన టిడిపి కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణకు మారు పేరుగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ సమాజం పట్లా అయితే బాధ్యతాయుతంగా పని చేస్తుందన్నారు. చట్టాన్ని గౌరవించే పార్టీ కాబట్టే వైసిపి వారు గతంలో ఐదేళ్లు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టినా, అక్రమ కేసుల్లో ఇరికించినా, ఆస్థులు ధ్వంసం చేసినా, పోలీసుల అక్రమ నిర్బంధంలో ఉంచినా సహనంతో వ్యవహరించటం జరుగుతోందన్నారు. తనపైనే 22కేసులు నమోదు చేశారని, కార్యకర్తలు, నాయకులపై లెక్కాలేనన్ని కేసులు పెట్టారన్నారు. ఆఖరుకు కరోనా సమయంలో మానవతా దృష్టితో సాయం చేసిన వారిని, మీడియా వారిని కూడా వదలకుండా అక్రమ కేసులతో వైసిపి దుర్మార్గులు ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. ఎంతో మంది వారి పాలనలో కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. అలాంటి వారిని ఇప్పుడు వదిలేస్తారు, తరువాత తిరిగి వాళ్ళు అవే రకాల పనులు చేస్తారని ఎవరైనా అనుకొంటే పొరపాటు పడ్డాట్టేనన్నారు. తాము అనుకొంటే 24గంటల్లో ఆ తప్పుడు వెదవల భరతం పడుతామన్నారు. కాకపోతే చట్ట ప్రకారమే వారిని శిక్షించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. అధికార మధమంతో తమ పార్టీ వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డ అప్పటి ముఖ్యమైన వ్యక్తి మొదలుకుని ఏ ఒక్క వైకాపా నాయకుడిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఒకవారంమో, నెలో, ఎడాదో కాస్త అటు ఇటుగా తప్పక అందరికి చట్ట ప్రకారం శిక్షపడే తీరుతుందని కార్యకర్తల్లో మనోస్థైర్యం నింపారు. వైకాపా పాలనలో ఎవరు ఏమేరకు ఇబ్బంది పడ్డారు, ఎవరికి ఎంత నష్టం జరిగిందన్నదానిపై వివరాలు సేకరిస్తున్నట్లు వివరించారు. వారందరినీ తొలి ప్రాధ్యాన్యత కొంద ఆదుకొంటామన్నారు. పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని విస్మరించమని చెప్పారు. వారివారి అవసరాలను గుర్తించి ఎవరికి ఏ విధమైన సాయం అవసరమో తెలుసుకుని అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకొంటానన్నారు. కష్ట కాలంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తలను, పార్టీజెండా మోసిన వారిని స్థానిక నాయకులు చులకన భావంతో చూడవద్దని సూచించారు. ఎవరైనా వారిని నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిస్తే దండన తప్పదని హెచ్చరించారు. పార్టీ తమపై విశ్వాసంతో అప్పగించిన పదవిని బాధ్యతాయుతంగా పార్టీ వారి కోసమే పనిచేయాలన్నారు. పార్టీతో పాటు తనపై విశ్వాసంతో ఎన్నుకొన్న ప్రజల బాగోగులు చూడటం కూడా తనకు అంతే ముఖ్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కష్టపడి పనిచేస్తానన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా కలవచ్చని తప్పక అందరికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వియవంతంగా పర్తిచేసిన ప్రతి ఒక్కరిని పేరు పేరునా అబినందించారు. రాయదుర్గంలో 70వేల మందితో సభ్యత్వం చేయాలని అధిష్టానం ఆదేశించగా 78వేల కంటే ఎక్కువే చేశారని మెచ్చుకొన్నారు. 11మంది శాశ్వత సభ్యులుగా చేశారన్నారు. త్వరలో పార్టీ సంస్థాగతంగా బలోపేతం దిశగా కమిటిల ఎంపిక జరగబోతోందన్నారు. ప్రతి 60మంది ఓటర్లకు ఒక కుటుంబ సాధికార సారధి ఉండాలన్నారు. నియోజకవర్గంలో 8792మంది సాధికార సారథులు ఉండాలన్నారు. పార్టీ రూపొందించిన విధివిధానాల మేరకు సారథుల ఎంపిక త్వరగా చేపట్టి 3రోజుల్లో పార్టీ కార్యాలయానికి పంపాలన్నారు. మరీ ముఖ్యంగా సాధికార సారధిగా ఉన్నవారికే పథవులు వస్తాయని సూచించారు. పార్టీలో ఎంత పెద్దహోదాలో ఉన్న వారికైనా ఆఖరికి జాతీయ అధ్యక్షులకైనా సారధిగా ఉంటేనే ఆ పధవి సాధ్యమని చెప్పారు. పథవులు ఆశించే వారు తప్పక సారధిగా ఉండాలన్నారు. ఆ తరువాత బూతు, గ్రామ, మండల కమిటిల ఏర్పాటు ఉంటుందన్నారు. సాధికార సారధి ఎంపిక ప్రక్రియ ఈ నెల 15వ తేదీ నాటికి పూర్తి కావాలని గుర్తు చేశారు. మే నెల 27,28,29వ తేదీల్లో కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని కాలవ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భూమున నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి,
# ట్రస్ట్ బోర్డు మెంబర్ గా రాజీనామా చేస్తా

- టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం - మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)**

తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన టి టి డీ గోశాలలో ఆవులు చనిపోయినట్లు వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, గోశాల లో 100 ఆవులు చనిపోయినట్లు టీటీడి మాజీ చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి, ట్రస్ట్ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తానని మడకశిర ఎమ్మెల్యే , టీటీడీ సభ్యుడు ఎమ్మెస్ రాజు సవాల్ విసిరారు. భూమున కరుణాకర్ రెడ్డి గోశాలకు వస్తే ఏ విధంగా గోశాలలో ఆవులు గురించి ఎలాంటి శ్రద్ధ తీసుకునేది, జియో ట్యాగ్ గురించి, జనన మరణ రికార్డుల గురించి తెలియజేస్తామన్నారు. శనివారం అనంతపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక భక్తులు ఉన్న టీటీడీ ని అప్రదిష్ట పాలు చేసే విధంగా భూమన అసత్య ప్రచారం చేశారు అని వెల్లడించారు. వైసీపీ హయాంలో టిటిడి చైర్మన్గా ఉన్న భువన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి హయాంలో కొట్లాది రూపాయల దర్శనం టికెట్లను అమ్ముకున్నారని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆదాయ వనరుగా చేసుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అప్రదర్శన పాలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు, టీటీడీ ట్రస్ట్ చైర్మన్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి భక్తుల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భువన కరుణాకర్ రెడ్డి ప్రస్తుతం టీటీడీ గోశాలపై గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎక్కడో చనిపోయిన గోవులను... టీటీడీ గోశాలలో చనిపోయినట్లు తప్పుడు ప్రచారం చేశారని, ఆ ఫోటోలు చూస్తే అర్థం చేసుకోవచ్చు అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి చూపించిన ఫోటోలు టీటీడీ గోశాలలో ఉన్న గోవులు ఫోటోలు కావు అన్నారు. పరిశుభ్ర వాతవరణంలో టీటీడీ గోశాలలో ఆవులు ఉన్నాయి అని ఆయన వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో ఉన్న ఆవులకు జియో టాగ్ లేవని భూమన కరుణాకర్ రెడ్డి చెబుతున్నాడని,గోవులకు జీయో ట్యాగ్ ఉందో లేదు భుమన వస్తే చూపిస్తాం అన్నారు.మూడు నెలలో 20 నుంచి 25 గోవులు మాత్రమే చనిపోయాయి. వృద్ధాప్యము, అనారోగ్యము, ప్రసవం తదితర కారణాల వల్ల ఆవులు చనిపోయి ఉంటాయని ఆయన తెలిపారు. ఒంటి మిట్ట సీతారాముల కళ్యాణోత్సవాన్ని డైవర్ట్ చేసేందుకే భూమన కరుణాకర్ రెడ్డి ఈ విధంగా ఆరోపణలు చేశారు అని ఎమ్మెస్ రాజు దుయ్యబట్టారు. తిరుమల కొండపై గతంలో భూమన కరుణాకరరెడ్డి అనేక ఆరోపణలు చేశారు అని,భూమనకు వేంకటేశ్వర స్వామి పై భక్తి లేదు అని ఆయన ఆరోపించారు. చిత్తూరు వైసీపీ నాయకులకు ఎర్ర చందనం, టీటీడీ ఆదాయ వనరులుగా గతంలో ఉపయోగించుకున్నారని,టీటీడీ పై వైసిపి నాయకులు నిత్యం కుట్రలు చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు..టీటీడీ తప్పుడు ప్రచారంపై తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు..

# ఇంటర్ ఫలితాలు ఆశా జనకం

- జిల్లాలో అమడగురు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ -100 ఉత్తీర్ణత సాధించింది డిఐఈఓ రఘునాథరెడ్డి

**సత్య సాయి జిల్లా వైద్యం ఏప్రిల్ 12 ప్రభాత వార్త**

శ్రీ సత్యసాయి జిల్లాలో గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలు ఆశాజనకంగా రావడం జరిగిందని డిఐఈ ఓ రఘునాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యశా ఖశనివారం ఉదయం 11 గంటల కి ప్రభుత్వం ఫలితాలు విడుదల చేయడం జరిగింది . శ్రీ సత్య సాయి జిల్లా లో ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 11545 విద్యార్థులు పరీక్షలు రాయిగా 6580 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు 57 గా నమోదయింది అలాగే ద్వితీయ ఇంటర్ నందు జిల్లాలో మొత్తం 9711 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 7575 మంది విద్యార్థులు 78 ఉత్తీర్ణత సాధించారు అలాగే ఒకేషనల్ ప్రథమ సంవత్సరం 1538 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 692 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 45 గా నమోదయింది ద్వితీయ సంవత్సరం నందు 1193 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా858 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు 72 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం జరిగింది సత్య సాయి జిల్లాలో జనరల్ కాలేజ్ విద్యార్థులు .. సత్య సాయి జిల్లాలో అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల 78 తో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది అలాగే ధర్మవరం ప్రభుత్వ బాలురజూనియర్ కాలేజ్ జిల్లాలో అతి తక్కువ 17.01 శాతం ఉత్తీర్ణత నమోదయింది ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆమడగురు ప్రభుత్వ జూనియర్ కళాశాల 100 ఉత్తీర్ణత సాధించింది అలాగే ద్వితీయ ఇంటర్ లోఅతి తక్కువగా ధర్మవరం బాయ్స్ కాలేజ్ విద్యార్థులు 44 . ఉత్తీర్ణత సాధించారు ఒకేషనల్ కళాశాలలో. కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు 81 ఉత్తీర్ణత సాధించారు అలాగే అతి తక్కువగా ధర్మవరం జూనియర్ కళాశాల బాయ్స్ విద్యార్థులు 24శాతం ఉత్తీర్ణత సాధించారు అలాగే ద్వితీయ ఇంటర్ ఒకేషనల్ లో జిల్లాలో కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 96 ఉత్తీర్ణత సాధించారు అలాగే ఇంటర్ ఒకేషనల్ లో జిల్లాలో అతి తక్కువగా కొత్తచెరువు శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులు 52 ఉత్తీర్ణత నమోదు కావడం జరిగింది ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఈ పరీక్షల యందు ఫెయిల్ అయిన విద్యార్థులు మరియు ఇంప్రూవ్ మెంట్ రాయాలి అనుకున్న విద్యార్థులు ఈనెల 15 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు తమకు సంబంధించిన కళాశాలల యందు పరీక్ష ఫీజును చెల్లించవలెను. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు,.. మే నెల 12 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరుగును. తమ పరీక్ష పత్రాలను రీకౌంటింగ్ లేదా రీవెరిఫికేషన్ చేయించాలని కోరుకున్న విద్యార్థులు ఈనెల 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఆన్లైన్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకొనవలెను. రీకౌంటింగ్ ఫీజు ఒక పేపర్ కు రూ .260 లు మరియు రీ వెరిఫికేషన్ కొరకు రూ 1300 లు ఆన్లైన్ ద్వారా చెల్లించవలెను అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘునాథ రెడ్డి గారు తెలియజేశారు.

## వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో
# అనంతపురంకి అగ్రతాంబూలం

- ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఐదుగురికి స్థానం - క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



సాకే శైలజానాథ్ | మహాలక్ష్మి శ్రీనివాస్ | వై.విశ్వేశ్వర్‌రెడ్డి | తలారి రంగయ్య | మాలగుండ్ల శంకర్‌నారాయణ | తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయిలో 33 మందితో ఏర్పాటైన పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఐదు మందికి స్థానం కల్పించారు. ఇతర జిల్లాలను పరిశీలిస్తే ఉమ్మడి అనంతపురం జిల్లాకు అగ్రతాంబూలం ఇచ్చినట్లు కనిపిస్తోంది. శనివారం వైసిపి కేంద్ర కార్యాలయం ప్రకటించిన వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో (పిఏసి) ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మాజీ మంత్రి సాకే శైలజానాథ్, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, అనంతపురం మాజీ ఎంపి తలారి రంగయ్య, మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణలను పిఏసి సభ్యులుగా నియమించారు. ఇటీవలే కాంగ్రెస్ నుంచి వైసిపిలో చేరిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌కు అధిక ప్రాధాన్యతనిస్తూ పిఏసి సభ్యులుగా నియమించడం విశేషం. అదే విధంగా వైసిపి క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని నియమించారు. ఇప్పటి వరకు క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఉన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డిని పిఏసి సభ్యులుగా నియమించడంతో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఆ పదవి వరించింది. వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పొలిటికల్ అడ్వైజరీ కమిటీని నియమించామని 33 మంది పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు పిఏసి శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారని, పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిఏసి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. రాయలసీమ నుంచి పిఏసి సభ్యులుగా చిత్తూరు జిల్లా నుంచి మాజీ మంత్రి నారాయణస్వామి, ఆర్‌కె.రోజ, కడప జిల్లా నుంచి మాజీ మంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి, కర్నూలు జిల్లా నుంచి మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, కర్నూలు మాజీ ఎమ్మెల్యే అఫీబ్‌ఖాన్‌లను పిఏసి కమిటీ సభ్యులుగా నియమించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ వైసిపి బలోపేతానికి చర్యలు తీసుకునే విధంగా వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీని నియమించారు. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు ఏ మేరకు కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతారో వేచి చూడాల్సిందే.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల

ప్రథమలో 63 శాతం, ద్వితీయలో 80 శాతం ఉత్తీర్ణత - మే 12 నుండి 20 వరకు సప్లిమెంటరీ పరీక్షలు- మనమిత్ర నంబర్ ద్వారా వాట్సాప్‌కు ఫలితాలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదల అయ్యాయి. ప్రథమలో 63 శాతం, ద్వితీయలో 80 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ఈనెల 1 నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరిగాయి. 17 నుండి ఏప్రిల్ 4 వరకు స్పాట్ వాల్యూయేషన్ జరిగింది. ఈ పరీక్షలకు అనంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 22824 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 14439 మంది విద్యార్థులు పాస్ కావడంతో 63 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాలో 17వ స్థానంలో నిలిచింది. అలాగే మిగతా 4లో...




# సిఎం చంద్రబాబు పేరుపై నకిలీ సిఫారస్ లేఖలు సృష్టించిన కోఆపరేటివ్ ఉద్యోగి

- ఆ ఉద్యోగిపై క్రిమినల్ కేసు నమోదు

**గుత్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

తాను చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చినట్లుగా సిఫారస్ లేఖలను ఉన్నతాధికారులకు అందించి ఓ కో ఆపరేటివ్ ఉద్యోగి రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను బురిడీ కొట్టించి పోలీసుల పాలు అయిన సంఘటన వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు కేంద్రంగా గుత్తి సబ్ డివిజన్‌లో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా సి.సతీష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన పరిధిలో గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, తదితర మండలాల్లోని కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, సొసైటీలను ఆయన పర్యవేక్షిస్తారు. ఆయన తన విధులకు గైర్హాజరు అవుతూ లాభాలు వస్తాయంటూ ఉద్యోగులను నమ్మించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన ఆయా శాఖల్లో పలువురు ఉద్యోగులను షేర్ మార్కెట్ పట్ల ఆకర్షితులను చేసి లాభాలు వస్తాయంటూ నమ్మబలికాడు. నమ్మిన పలువురు ఉద్యోగులు లక్షలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టి మోసపోయారు. ఒకవేళ ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి నిరాకరిస్తే, వారిపై జిల్లా అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసేవాడు. విసిగి వేసారి పైన ఉద్యోగులు పలువురు అతనిపై రాష్ట్రస్థాయిలో



అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం పసిగట్టిన సతీష్ ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు పేర్లపై నకిలీ సిఫారసులేఖలను సృష్టించాడు. అతనిపై వచ్చిన ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని చెప్పినట్లుగా అతడు రాష్ట్రస్థాయి రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ కమీషనర్‌కు ఆ నకిలీ లేఖలు పంపాడు. అనుమానం వచ్చిన అధికారులు ఈ వ్యవహారంపై రహస్యంగా విచారణ చేపట్టి ఆ సిఫారసు లేఖలు కాస్త నకిలీవుగా కనుగొన్నారు. ఈ మేరకు జిల్లాస్థాయి అధికారులు అనంతపురంలోని 4వ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో సిఐ కనుమూరి సాయినాథ్ సదరు ఉద్యోగిపై కేసు నమోదు చేశారు. సందర్భంగా పలువురు ఉద్యోగులు, తాము షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టకపోతే తమపై తప్పుడు ఫిర్యాదులు ఇచ్చి తమను ఇబ్బంది చేస్తున్నాడని సతీష్‌పై తమ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సదరు ఉద్యోగికి అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. గత సంవత్సర కాలంగా ఈ సమస్య ఉత్పన్నం అయినప్పటికీ అతడిపై పోలీసులు చర్యలు తీసుకోకపోవటానికి కేవలం అధికార పార్టీ నేతలే అండగా వున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

# వాస్తవాలేంటో జిల్లా జడ్జికి అన్నీ తెలుసు

- 5ఏళ్లుగా ఎలాంటి అవినీతి మచ్చలేకుండా పీపీగా పని చేశాను - వాస్తవాలేంటో జిల్లా జడ్జికి తెలుసు
- జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి వెల్లడి

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పై అవినీతి ఆరోపణలు చేసిన ఫయాజ్ మీద అనంతపురం పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కేసు విషయంలో రాజీ కావాలని తాను బెదిరించాలని చెప్పిన అంశం మీద శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఫయాజ్ అనే వ్యక్తి ఒక జూనియర్ న్యాయవాది మాత్రమేనని.. ఆయన గత ఐదేళ్లుగాగా కోర్టుకు వస్తున్నారన్నారు. ఆయన తనపై డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిన తర్వాత వాస్తవాలు అందరికీ తెలియాలని ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఫయాజ్ తండ్రి దాదాపీర్ ఒక ఎస్ఐగా పని చేస్తున్నారని... ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఏసీబీ కేసులు కూడా ఉన్నాయన్నారు. నల్లమడలో పనిచేస్తున్న దాదా పీర్ జనవరి 21వ తేదీన 10వేలు లంచం తీసుకుంటూ సస్పెండ్ అయినట్లు హరినాథ్ రెడ్డి వివరించారు. ఈ విధంగా అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న దాదా పీర్ కుమారుడు ఫయాజ్ అన్నారు. తండ్రి, కొడుకులు ఇద్దరు కలిసి ఇలాంటివి చాలా చేస్తుంటారన్నారు. నగరంలోని ఓబుళదేవ నగర్ లో తమకున్న రెండిళ్లలో ఒక ఇంట్లో రాజేష్ అనే వ్యక్తి అద్దెకు ఉండగా... ఇంకో ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు బయటపడిందన్నారు. దీనిపై ఫయాజ్ అతని తండ్రి దాదా పీర్ కు రాజేష్ తెలియజేయగా.. వారిద్దరూ దీనిని చూసి చూడనట్టు పోవాలని చెప్పడమే కాకుండా రాజేష్ పై కట్టెలతో దాడి చేసి తలకు తీవ్రమైన గాయాలు చేశారన్నారు.2018లో దాదాపీర్, ఫయాజ్ లపై అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్. 276/2018 గా గ/శీ. 326 ఫ్రై/. 34 ఐపిసి గా కేసు నమోదు అయిందన్నారు. అది ప్రస్తుతం అడ్మిన్ కోర్టులో ది.ది.635/2020 గా నమోదైతే ఇప్పటివరకు సమన్స్ తీసుకోకుండా పోలీసులను మేనేజ్ చేస్తూ, కోర్టుకు మోసం చేస్తున్నారన్నారు. ఒకరేమో న్యాయవాది మరొకరేమో పోలీస్ వీళ్ళు చట్టాన్ని గౌరవించవారేనా. దీనిపై కనీసం పోలీసులు స్పందించేందుకు కూడా నిరాకరిస్తున్నారన్నారు. చివరికి పోలీసులను సైతం బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తి ఫయాజ్ అన్నారు. బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న స్కంద వెంచర్ లో ధనలక్ష్మి అనే మహిళ కుమారుడిని రోనియా అనే మహిళ హత్య చేసిందని.. ఈ కేసు విషయంలో తాను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉన్నట్లు



విలేకరులతో మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్ రెడ్డి

వెల్లడించారు. అక్రమ సంబంధం నేపథ్యంలో న్యూడ్ వీడియోలు, ఫోటోలు చూపించి ధనలక్ష్మి కుమారుడు బెదిరించాడన్న కారణంతో రోనియా హత్య చేసినట్లు దీనిపై కేసు నమోదు అయిందన్నారు. అయితే ఈ కేసులో రాజీ కావాలని రోనియా తరఫున వాదిస్తున్న ఫయాజ్, మరో న్యాయవాది హనుమంతు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆఫీసుకు వచ్చి,ధనలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్లర్క్ మనోజ్ సమక్షంలో వచ్చి5 లక్షలకు రాజీ కమ్మని ఆమెను వేడుకున్నారు అని ఆయన చెప్పారు.అందుకు ఆమె ముద్దాయి రోనియా పై నమ్మకంలేదు అని చెప్పగా, నాలుగు లక్షలు తమ వద్ద ఉన్నాయని కేసు వాయిదా వేయించాలని ఫయాజ్ తో పాటు హనుమంత నాయక్ అనే న్యాయవాదులు కోరినట్లు వివరించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని జిల్లా జడ్జి కి ధనలక్ష్మి కూడా వివరించారన్నారు. అయితే ఒప్పందం ప్రకారం డబ్బులు ఇవ్వకుండా మరో సాక్షిని రాజీ చేసుకొని, ఆ డబ్బులు వీళ్ళే తీసుకొని కేసు బలహీనంగా వున్నందున కేసు నడుపుతామని ముందుకు వచ్చారని ధనలక్ష్మి పేర్కొంది. ఈ విషయాన్ని కోర్టులో ధనలక్ష్మి చెప్పడంతో, తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. డిసెంబర్ 21న ముఖ్యమంత్రి, హైకోర్టు చీఫ్ జస్టిస్, ఇతర ప్రముఖులందరికీ దాదాపు 15 మందికి తన మీద ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఇక్కడే ఉన్న జిల్లా జడ్జికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. జిల్లా జడ్జికి ఫిర్యాదు చేసి ఉండి ఉంటే వాస్తవాలు అప్పుడే వెలుగులోకి మిగతా 4లో...

## ఘనంగా జాతీయ కాన్ఫరెన్స్ ముగింపు



ప్రొఫెసర్ మురళీ కృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

స్థానిక ఎస్కే డిగ్రీ,పిజి కళాశాలలో రెండు రోజుల జాతీయ కాన్ఫరెన్స్ బిజినెస్ ఎడ్యుకేషన్ ఇన్ డిజిటల్ ఎరా-ఎమర్జింగ్ ఇష్యూ అండ్ ఛాలెంజస్ అహెడ్ మీద కామర్స్ అండ్ మేనెజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం రెండవ రోజు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల విజయంలో సాంకేతికత పాత్ర యొక్క ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. ముఖ్య అతిధి హాజరైన యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్.ఏవి.రమణ మాట్లాడుతూ..వాణిజ్య శాస్త్రం విలువను తెలియజేస్తూ ప్రతియొక్క విద్యార్థి ఇలాంటి కాన్ఫిరెన్స్‌లో పాల్గొని తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని ముగింపు సభా పూర్వకంగా తెలియ జేశారు. ఎస్కె యూనివర్సిటీ ఎంబీఏ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.మురళీకృష్ణ ప్రసంగిస్తూ..ప్రతి విద్యార్థి విజయం సాధించే క్రమంలో విద్యార్థుల ఆలోచన విధానం ఎలా ఉండాలి, సమాజానికి తగ్గట్టుగా ఎలా స్వీయ అభివృద్ధి చెందాలి, సాంకేతికతను సక్రమంగా వాడుకుంటే కలిగే లాభాలను చాల ఉదాహారణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏవో శ్రీనాథ్, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.టి.వినయ్ కుమార్, ఆర్గనైజింగ్ కమిటీ మెంబెర్స్, ఇతర కళాశాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు



నాటుసారాను ధ్వంసం చేస్తున్న ఎక్షైజ్ పోలీసులు

**శింగనమల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో శనివారం అనంతపురం పొజిషన్, ఎక్సైజ్ డిప్యూటీకమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిపిఇఓ అనంతపురం వారి ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ నాగసునీత రాణి, ఈఎస్‌టిఎఫ్ అనంతపురం వారి ఆధ్వర్యంలో బుక్కరాయ సముద్రం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాగలగుడ్డం తాండా గ్రామంలో నాటుసారా తయారీ స్థావరాలపై విస్తృతంగా దాడులు చేశారు. ఇందులోభాగంగా 4 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని 105 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఇందులో భాగంగా తాండా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ నాగసునీతరాణి, ఎస్ఐ గురురాజబట్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై అఘాయిత్యాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



**శింగనమల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో అత్యాచారానికి గురైన బాధితురాలిని శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సఖి కేంద్రంలో చికిత్స తీసుకుంటున్న మైనర్ బాలికను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. అత్యాచారానికి ప్రయత్నించిన నింధితుడిని కఠినంగా శిక్షించేలా పోలీసులను ఆమె ఆదేశించారు. బాధిత కుటుంబానికి త్వరలోనే ఇంటి పట్టాను అందజేస్తామని హామీ ఇచ్చారు. దుర్ఘటన జరిగిన మూడు గంటల్లోనే పోలీసులు నింధితున్ని పట్టుకుని రిమాండ్‌కు తరలించారని ఆమె తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు చేస్తే కూటమి ప్రభుత్వం సహించదని నింధితునికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



చికిత్స అనంతరం మాట్లాడుతున్న వైద్యులు

**శింగనమల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. బాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ రామిరెడ్డి గారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికన్, గంగిరెడ్డి సూర్యరెడ్డి సౌజన్యంతో ఈ నెల 8వ తేది నుంచి వైద్య శిభిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ పుట్టపర్తి వైద్యులు శంకర్ అరుణ్‌కుమార్, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు ప్రజలకు కంటి పరీక్షలు చేశారు. రోజుకు కనీసం 100 నుంచి 120 వరకు వైద్య చికిత్సలు చేయించుకున్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి అక్కడే ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రామిరెడ్డి గారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 14 వరకు వైద్య శిభిరం కొనసాగుతుందన్నారు. రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని పెరవళి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఇంటర్ ఫలితాలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 13 కాలేజీలో 2024-25కుగాను ఇంటర్ మొదటి సంవత్సరంలో 909 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 750 మంది ఉన్నారు. 2024-25 సంవత్సరంకు సంబంధించి 12న విడుదల ఇంటర్మిడియెట్ పరీక్ష ఫలితాలలో బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి, ఇంటర్ మొదటి సంవత్సరం 90.32శాతం, రెండవ సంవత్సరం 96.80శాతంతో ఉత్తమ ఫలితాలు సాధించారని ఉమ్మడి జిల్లాల డిసిఓ కె.జయలక్ష్మి ప్రకటనలో తెలిపారు. 6 కాలేజీలు (కురుగుంట స్కూల్, బ్రహ్మసముద్రం, ఉరవకొండ, కణేకల్, బి.పప్పూర్, కాలసముద్రం) 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మిగతా వాటిలో 4 కాలేజీలు 97 శాతంపైన సాధించాయని, 91 శాతంపైన ఒక కాలేజ్ సాధించిందని తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలో కనేకల్ స్కూల్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌లో 100 శాతం సాధించింది. బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో గరిష్ట మార్కులు సెకండ్ ఇయర్ ఎంపిసిలో కురుగుంటకు చెందిన డి.రామని 982/1000, ఎస్.గ్రీష్మ బైపిసి 985/1000, ఎం.సుచరిత సిఇసి 957/1000, ఎస్.షర్మిల, కె.తనుశ్రీభాయ్ ఎంపిసి 460/470, డి.నర్మద సిఇసి 481/500 సాధించారు. బ్రహ్మసముద్రంకు చెందిన బి.హసిని హెచ్ఇసి 849/1000, కె.కీర్తన హెచ్ఇసి 445/500 సాధించారు. అమరాపురంకు చెందిన కె.కీర్తన హెచ్ఇసి 445/500లు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా ఎం.జ్యోతి డి.అమృత బైపిసి 429/450 సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన విద్యార్థులు, ప్రిన్సిపాల్స్‌కి, బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు ఉమ్మడి జిల్లాల డిసిఓ కె.జయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

వై.యస్.అర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు. వై.యస్.అర్. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ మెంబర్ గా రాప్తాడు మాజీ ఎవెమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని నియమించారు.

## ఇంటర్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం



విజయకేతనం చూపుతున్న నారాయణ ఇంటర్ మిడియట్ విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మిడియెట్ ఫలితాలలో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభను సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో పి.పావని 466/470, ఎన్.అతికాఖానం 466/470 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచారు. 466 మార్కులు పైగా ఇద్దరు, 465 మార్కులకు పైగా 6 మంది, 464 మార్కులు పైగా 19 మంది, 460 మార్కులు పైగా 122 మంది ఫలితాలు సాధించారు. జూనియర్ బైపీసీలో షేక్ ఆఫ్సాన 440 మార్కులు గాను 436 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ సాధించింది. సీనియర్ ఇంటర్ విభాగంలో ఓలేటి అనుష్క దేవి 991/1000 మార్కులు, షేక్ ఫైజా నిఖత 991 సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచారు. విద్యార్థులలో 985 పైగా 32 మంది, విద్యార్థులు 980 పైగా 80 మంది, 950 మార్కులు పైగా 475మంది సాధించినట్లు తెలిపారు. సీనియర్ బైపీసీ విభాగంలో ఎం.అబితతేజస్విని 988 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచింది. అలాగే డి.నిత్యశ్రీ 986 మార్కులు సాధించి అత్యంత ప్రతిభను కనబరిచారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి తల్లిదండ్రులకు, అనంతపురం కోర్ డీన్ బద్రీనాథ్, డీన్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ డీన్లు వెంకటనారాయణ, సుధాకర్ రెడ్డి, డీజీఎం వెంకట్రామిరెడ్డి విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, స్వీట్స్ అందజేసి శుభాభివందనాలు తెలియజేశారు. కళాశాల ఆవరణంలో బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్లు శైలజ, హిమబిందు, రవిశంకర్ రెడ్డి, ఓబన్నగౌడ్, శ్రీధర్ బాబు, శిఖామణి, బాలన్న, లక్ష్మన్న, ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కేశవరెడ్డిలు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన భీమిరెడ్డి లక్ష్మిసంహిత

**- 470 మార్కులకు 464**

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**




అనంతరం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన రైతు భీమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి కుమార్తె భీమిరెడ్డి లక్ష్య సంహిత చైతన్య కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ శనివారం వెలువడిన ఫలితాలలో 470 మార్కులకు గాను 462 మార్కుల సాధించి ఏ గ్రేడ్ లో నిలిచింది.ఇంగ్లీష్ 95, సాంస్క్రిట్ 99, మ్యాథమెటిక్స్ ఏ లో 75, మ్యాథమెటిక్స్ బి లో 75, ఫిజిక్స్ లో 60, కెమిస్ట్రీలో 60, మొత్తం 470 మార్కులకు 464 మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో ఫలితం సాధించింది.

## కూడేరు కేజీబీవీ పాఠశాలలో 100 ఉత్తీర్ణత



మొదటి సంవత్సరం విద్యార్థులు



రెండవ సంవత్సరం విద్యార్థులు

**కూడేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో 100 ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తెలిపారు. శనివారం ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు ఇంటర్మీడియెట్ బోర్డు వెలువరించింది. మొదటి సంవత్సరం నందు బైపీసీలో కే.బిందుశ్రీ 440 మార్కులకు గాను 419,కే.కీర్తన 416, ఎం.ఇందు 412, బి.శ్వేత 412, ఏ.లావణ్య 412 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎం.శిరీష 1000 మార్కులకు గాను 950, బి.లావణ్య 942, డి.నజూమా 935 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ





సాయి గీత, రుచిత, కే.గీత, నాగమణి

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభను ఘనపరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 88 ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగవేణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో సి సాయి గీత 500 మార్కులకు గాను 482 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు, జె చిరుత 477 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు ఉత్తీర్ణులైన 35 మంది విద్యార్థుల్లో 23 మంది ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఇంటర్ సెకండియర్ లో 36 మంది పరీక్షలకు హాజరు కాక అందులో 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 92 శాతం. వీరిలో కే గీత వెయ్యి మార్కులకు గాను 952 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. టీ నాగమణి 946 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణులైన 33 మంది విద్యార్థుల్లో 22 మంది ఏ గ్రేడు రావడం జరిగిందన్నారు.

## స్వయం ఉపాధి కల్పనకై దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

2025-26కు సంబంధించి జిల్లాలో గల ఎస్సీ కార్పోరేషన్ నుంచి బ్యాంకు రుణాలు అనుసంధానంతో సబ్సిడితో కూడిన రుణం స్వయం ఉపాధికై అర్హులైన వారి నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్యనిర్వాహక సంచాలకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇతర వివరాలకు 7780598624లో సంప్రదించాలని కోరారు.

## రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు

**-దళితుల సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం**

**- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు**



నరసింహులు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

భారతదేశమంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుంటే రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా దళితుల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో నేరుగా అనేక పథకాల ద్వారా దళితుల ఖాతాలలోకి డబ్బులు జమా అయి ఆర్థికంగా దళితులు అభివృద్ధి చెందారన్నారు. కూటమి పాలనలో ఒక సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయకపోవడంతో దళితులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దళితుల భూములను ఆక్రమిస్తుంటే హోం మంత్రి అనిత కనీసం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సుగాలి ప్రీతి కేసును పదేపదే ప్రస్తావించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కేసు గురించి మాట్లాడటమే మానేశారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థ ద్వారా 1.20 లక్షల ఉద్యోగాల కల్పనతోపాటు వాలెంటరీ వ్యవస్థను తీసుకొచ్చి కరోనా విపత్తులో సైతం ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కక్షసాధింపులు, దౌర్జన్యాలను వీడనాడి ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## ఇంటర్ ఫలితాల్లో కెజిబివి విద్యార్థుల ప్రతిభ



భూమిక వి.నక్షత్ర కె.వైష్ణవి జె.యమున ఎస్.భవ్య

**శింగనమల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో శింగనమల కెజిబివి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి మాట్లాడుతూ.. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 29 మంది విద్యార్థినీలు హాజరు కాగా అందులో 21 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించి 8 మంది ఫెయిల్ అయి 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థిని బి.భూమిక ఎంపిసిలో 455/500 సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలవగా, వి.నక్షత్ర ఎంపిసిలో 427/500 ద్వితీయ స్థానం, కె.వైష్ణవి ఎంపిసిలో 403/500 తృతీయ స్థానాల్లో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 22 మంది విద్యార్థినీలు హాజరు కాగా 14 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించి 8 మంది విద్యార్థినీలు ఫెయిల్ అయి 66 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. జె.యమున కుమారి ఎంపిసిలో 877/1000 ప్రథమస్థానంలో నిలవగా, ఎస్.భవ్య ఎంపిసి 827/1000 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఇంటర్ బైపీసీలో నిత్యశ్రీకి రెండో స్థానం

**-అమ్మకు అంకితం ఇస్తానన్న నిత్యశ్రీ**

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



తల్లిదండ్రులతో నిత్యశ్రీ

ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో రాప్తాడుకు చెందిన సాకే ఉమాదేవి, విలేకరి కమ్మూరు శీనా దంపతుల కూతురు బుడగల నిత్యశ్రీ 440 మార్కులకు గానూ ఉత్తమ ప్రతిభ కనబరచి 428 మార్కులు తెచ్చుకుని కళాశాలలో బైపీసీ గ్రూపులో రెండో స్థానంలో నిలిచింది. చిలమత్తూరు మండలం టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతోంది. రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఫలితాల్లో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయమని కళాశాల నిర్వాహకులు తెలిపారు. అయితే నిత్యశ్రీ అమ్మ సాకే ఉమాదేవి పరీక్షలు రాసేటప్పుడు అనారోగ్యంతో ఉందని తెలిసినా కూడా పట్టుదలతో మొదటి సంవత్సరం పరీక్షలు రాసి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉత్తీర్ణత సాధించింది. గత నెల మార్చి 21వ తేదీ అనారోగ్యంతో సాకే ఉమాదేవి మరణించింది. తన సంతోషాన్ని అమ్మతో పంచుకోలేకపోవడం బాధగా ఉందని నా మార్కులను అమ్మకు అంకితమిస్తున్నట్లు నిత్యశ్రీ తెలిపారు.

## ఇంటర్‌లో మెరిసిన రైతుబిడ్డ గువ్వల శశాంక్ రెడ్డి

**- 470 మార్కులకు 462 సాధించాడు**

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**




అనంతరం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన రైతు గువ్వల గోవింద్ రెడ్డి కుమారుడు గువ్వల శశాంక్ రెడ్డి చైతన్య కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ శనివారం వెలువడిన ఫలితాలలో 470 మార్కులకు గాను 462 మార్కుల సాధించి ఏ గ్రేడ్ లో నిలిచాడు.ఇంగ్లీష్ 95, సాంస్క్రిట్ 98, మ్యాథమెటిక్స్ ఏ లో 75, మ్యాథమెటిక్స్ బి లో 74, ఫిజిక్స్ లో 60, కెమిస్ట్రీలో 60, మొత్తం 470 మార్కులకు 462 మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో ఫలితం సాధించాడు.

## వైభవంగా కొనసాగుతున్న ఇంటింట గోవింద భజన కార్యక్రమం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**




అనంతపురం నగరంలో ఇంటింటా మూడువందల అరవై ఐదు రోజుల గోవింద భజనల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. అందులో భాగంగా రెండు వందలవ శనివారం భజన కార్యక్రమంను నగరంలోని నరసేపల్లి సురేష్ స్వగృహంలో అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఈరంటి రమణ, రాజారాఘవేంద్ర, వెంకటస్వామి, రాజేష్, రవీంద్ర, సరిపూటి రమేష్, ప్రముఖ న్యాయవాది విజయ్‌కుమార్ తదితరులు, అశేష భక్తజనము పాల్గొన్నారు.

## నేడు శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయతీ లో గల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం లహరి డాన్స్ ఫిట్నెస్ అకాడమీ, అనంతపురము డాన్స్ మాస్టర్ హరి వారి బృందంచే ఫోక్ మరియు వెస్టెన్ నృత్యప్రదర్శనలు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7 గంటలవరకునిర్వహించబడము జరుగుతుందని కావున అనంతపురము పట్టణ ప్రజలు అందరు శిల్పారామానికి విచ్చేసి ఈ సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదంచేయవలసినదిగా కోరుతున్నామని శిల్పారామం పరిపాలన అధికారి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## సేవకుడు ఘనతకు అర్హుడు, పనివాడు జీతానికి పాత్రుడు

**-పాస్టర్లలకు అండగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**

**- 58వ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు**



ముఖ్య ప్రసంగీకులు ధర్మవీర్ పాల్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం



పాస్టర్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

సేవకుడు ఘనత కు అర్హుడు పనివాడు జీతానికి పాత్రుడు,అనంత జిల్లాలోని పాస్టర్లలకు, వారి కుటుంబ సభ్యులకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉండి వారికి అన్నీ విధాలుగా సహయ సహకరాలు అందిస్తున్నమని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం రాచానపల్లి పంచాయితీలోని యేసుకృష్ణా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 58వ సర్వసభ్య సమావేశంను జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా ఆసియి దేశాల కడవరి వర్షపు సంఘాల ప్రతినిధి రెవ. ధర్మవీర్ పాల్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోధిస్తూ సేవకుడు ఘనతకు అర్హుడు. పనివాడు జీతానికి పాత్రుడు, మనము దేవుని పని శ్రద్ధగా చేస్తే దేవుడు మనల్ని పోషిస్తాడు, దేవునికి ఎలాగ సేవ చేయలో మనము తెలుసుకోవాలన్నారు. కొందరు దేవుని పిలుపుతోను మరికొందరు దేవుని పిలుపులేకున్నా సేవచేయడం జరుగుతుం దన్నారు. దైవ సేవకులు దేవుని ఆరాధించాలని, దేవుని ఆరాధించుటకే ఆయన మానవజాతిని 9 తయారు చేసుకున్నాడని ఏసుక్రీస్తు ప్రభువు వారిని వెంబండించిన వారందరిలో జక్కయ్య ఆరాధన దేవునికి నచ్చిన ఆరాధన అని అలాంటి ఆరాధనే దేవునికి అని అలాంటి ఆరాధనే చిత్త ప్రకారమైన ఆరాధన చేసేవారిగా మనము ఉండాలన్నారు.అనంతరం వారు ధర్మవీర్ పాల్ చేతులు మీదుగా పాస్టర్ రూపస్ కుమార్ కు రూ.5వేలు. శాంతవర్షన్ లకు రూ.5 వేలు. అలాగే పాస్టర్ ఇస్సాకు రూ.10 వేలు, పాస్టర్ మల్లికార్జున కూతురు అర్చనకు రూ.5వేలు, ఎవరెస్ట్ శిఖరం ఖీఎక్కడానికి సిద్ధపడుతున్న సమీరాకు రూ.10 వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. అసోసియేషన్ తరుపున అతిధులకు మూమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బందెలరాజు, చల్లా కిషోర్ కుమార్ చౌదరి,వైపి బాబు, ఆనందెడ్డి, శామ్ స న్ నాయక్, గిద్యోన్, పాస్టర్స్ నవీన్ కుమార్,పి.మార్క్, మనషే ,జహంగీర్ జాషువా. లాబాన్ సుధాకర్, విజయ్ కుమార్, చార్లెస్ నాయక్.అధిక సంఖ్యలో దైవసేవకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో గార్లదిన్నె కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ





కేజీబీవీ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల

**గార్లదిన్నె ఏప్రిల్ 12ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో గార్లదిన్నె కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగసత్య పేర్కొన్నారు..ఈ సందర్భంగా నాగసత్య మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా 34 విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.అందులో బి.శిల్ప 500 మార్కులకు గాను 472మార్కులు సాధించి ప్రథమస్థానం, శి యూన్సి 467 మార్కులు తో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 29 మంది విద్యార్థినిలు హాజరు కాగా 22 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత 76 సాధించారు. వీరిలో గి.సృజన 906/1000 మార్కులతో మొదటి స్థానం, బి.మనీషా 901 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారని తెలియజేశారు..

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి

**- విశేష పూజలు అందుకున్న శ్రీ ఆంజనేయస్వామి**



**పామిడి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ వరాంజనేయస్వామి, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో శ్రీ హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. వేకువజాము నుండే భక్తులు దేవాయాలకు చేరుకుని అత్యంత భక్తిశ్రద్దలతో పూజలు జరుపుతూ తమ తమ మొక్కుబడులను సమర్పించుకున్నారు. శ్రీ హనుమాన్ జయంతి శనివారం రావటంతో తమ ఇష్ట దైవమైన శ్రీ ఆంజనేయస్వామి కొలిచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులవ్వగా ఆయాదేవాలయాలన్నీ కిటకిటలాడాయి. దేవాలయ అర్చకులు, కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టిన అనంతరం స్వాముల వారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు.

**In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU**
**I.A.NO:477/2024 in O.S NO: 72/2024**

**Between** :
Ediga Anjinamma and another **...Petitioners/Plaintiffs**
and
Parakala Adinarayanamma and others **..Respondents/Defendants**

**Notice to Respondant No : 4**

**R4:** Sreesaila Ravi Sankar, S/o. Anjaneyulu, agriculturist, residing at Door No.2-52, B.C.Colony, Kuntimaddi, Ramagiri Mandal, Sri Sathya Sai District.

పై నెంబరు కేసులో 4వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 28/04/2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By Order of the Court)**
**N.R.K.Mohan, Advocate,**
**Ananthapuramu,Cell: 9440787100**

**In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU**
**O.S.No: 72/2024**

**Between** :
Ediga Anjinamma and another **...Plaintiffs**
and
Parakala Adinarayanamma and others **...Defendants**

**Notice to Defendant No : 4**

**D4:** Sreesaila Ravi Sankar, S/o. Anjaneyulu, agriculturist, residing at Door No.2-52, B.C.Colony, Kuntimaddi, Ramagiri Mandal, Sri Sathya Sai District.

పై నెంబరు కేసులో 4వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 28/04/2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By Order of the Court)**
**N.R.K.Mohan, Advocate,**
**Ananthapuramu,Cell: 9440787100**

# హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా హిందూ ఐక్యతా ర్యాలీ

### -కాషాయమయమైన తాడిపత్రి -వేలాదిగా తరలివచ్చిన హిందువులు

### -జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి పార్థసారథి





పెద్దఎత్తున బైకు ర్యాలీలో పాల్గొన్న దృశ్యం, బైకుర్యాలీలో పాల్గొన్న మహిళలు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో హిందువుల ఐక్యత ఉట్టిపడేలా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హనుమాన్ విగ్రహం, శ్రీరాముని విగ్రహాలు ఆకర్షణీయంగా నిలిచాయి. స్వామివారి రోడ్డు సర్కిల్, సిబి రోడ్డు మీదుగా, అశోక్‌పిల్లర్ సర్కిల్, హనుమాన్ విగ్రహం, మెయిన్ బజార్ మీదుగా నవరంగ టాకీస్ రోడ్డు, శ్రీచింతల వేంకటరమణస్వామి దేవస్థానం నుండి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. ర్యాలీ అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగసభలో ఎమ్మెల్యే పార్థసారథి ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ అండగా వుంటుందని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో ఏది జరిగిన హిందువులపై నెట్టే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కడప చిన్మయ మిషన్ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ స్వామి చరియానంద సరస్వతిస్వామిజీ, శివశక్తి



బహిరంగసభలో పాల్గొన్న హిందువులు




ప్రసంగిస్తున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి పార్థసారథి

విగ్రహాలకు పురవీధుల్లోని భక్తులు అడుగడుగునా స్వామివారి విగ్రహాలకు పూజలు చేశారు. ఈ ర్యాలీకి వేలాదిమంది హిందువులు కాషాయ జెండా చేతపట్టి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ ప్రారంభోత్సవానికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి విగ్రహానికి పూజ చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ యల్లనూరు రోడ్డులోని విజయలక్ష్మి థియేటర్ వద్ద వున్న శ్రీవిజయచౌడేశ్వరి దేవాలయం నుండి ప్రారంభమై యల్లనూరు రోడ్డు సర్కిల్, పుట్లూరు మాట్లాడుతూ హిందువులంతా ఐక్యమవాల్సిన సమయం ఆసన్నమైందని హిందువులకు ఏమైనా సమస్య ఎదురైతే సమస్య తీర్చేందుకు ముందుంటానన్నారు. హిందూ దేవాలయాల జోలికి హిందూ సంఘాల జోలికి రావాలంటే ఆలోచించేలా హిందువులంతా తయారు కావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో హిందూ హక్కుల కోసం గళ మెత్తుతున్నామని ప్రభుత్వాలు మారినా 80 శాతం వున్న హిందువుల హక్కుల కోసం పాటుపడాల్సిందేనన్నారు. హిందువుల హక్కుల కోసం నిత్యం పోరాటం చేస్తున్న ఆధ్యాత్మిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు సుగుణ కరుణాకర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, కర్నూలు జిల్లా ఇంచార్జ్ అంకాల్‌రెడ్డి, జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, గంగాధర్, కుల్లూరు శేషఫణి, నారాయణస్వామి, గంగరాజు, హనుమంత్‌రెడ్డి, అఖిల్, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, హిందూ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఇంటర్ ఫలితాలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 13 కాలేజీలో 2024-25 కుగాను ఇంటర్ మొదటి సంవత్సరంలో 909 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 750 మంది ఉన్నారు. 2024-25 సంవత్సరంకు సంబంధించి 12న విడుదల ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలలో బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి, ఇంటర్ మొదటిసంవత్సరం 90.32శాతం, రెండవ సంవత్సరం 96.80శాతంతో ఉత్తమ ఫలితాలు సాధించారని ఉమ్మడి జిల్లాల డిసిఓ కె.జయలక్ష్మి ప్రకటనలో తెలిపారు. 6 కాలేజీలు (కురుగుంట స్కూల్, బ్రహ్మసముద్రం, ఉరవకొండ, కణేకల్, బి.పప్పూర్, కాలసముద్రం) 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మిగతా వాటిలో 4 కాలేజీలు 97 శాతంపైన సాధించాయని, 91 శాతంపైన ఒక కాలేజ్ సాధించిందని తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలో కనేకల్ స్కూల్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌లో 100 శాతం సాధించింది. బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో గరిష్ట మార్కులు సెకండ్ ఇయర్ ఎంపిసిలో కురుగుంటకు చెందిన డి.రామని 982/1000, ఎస్.గ్రీష్మ బైపిసి 985/1000, ఎం.సుచరిత సిఇసి 957/1000, ఎస్.షర్మిల, కె.తనుశ్రీభాయ్ ఎంపిసి 460/470, డి.నర్మద సిఇసి 481/500 సాధించారు. బ్రహ్మసముద్రంకు చెందిన బి.హసిని హెచ్ఇసి 849/1000, కె.కీర్తన హెచ్ఇసి 445/500 సాధించారు. అమరాపురంకు చెందిన కె.కీర్తన హెచ్ఇసి 445/500లుసాధించినట్లు తెలిపారు.అదేవిధంగాఎం.జ్యోతి డి.అమృత బైపిసి 429/450 సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన విద్యార్థులు, ప్రిన్సిపాల్స్‌కి, బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు ఉమ్మడి జిల్లాల డిసిఓ కె.జయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు శాపంగా మారుతున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు

### ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్



సదస్సులో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాంభూపాల్.

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త బ్యూరో)**

సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా మారనున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా...వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నాడు సదస్సు జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పిత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో ఆదానికి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. ఒకవేళ కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. రాజస్థాన్‌లో ఈ రకంగా ఏర్పాటైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపై పరిశీలన జరుపగా ఉష్ణోగ్రతల్లో తేడాలున్నాయని తెలిసిందని వివరించారు. ఇక్కడా అటువంటి వాతావరణ మార్పులొస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పవని తెలిపారు. ఇవి చాలావన్నట్టు పంప్డ స్టోరేజీ పద్దతుల్లో నీటి వసతివున్న చోట ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అతి తక్కువగా నీటి వసి ఉన్న అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతుండటం గమనార్హమన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లను వీటికి వినియోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఇప్పటికే ఏర్పాటైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లబించిన దాఖలాలుల కూడా లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌతు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, సువర్ణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం

### - 991 మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచిన రమ్య

### - ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో మార్కుల పంట

### - విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనంతపురంలో ఉన్న తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర స్థాయిలో మార్కుల పంట పండించి సత్తా చాటింది. బైసీపీ విభాగంలో స్టేట్ టాపర్‌ను అందించింది. శనివారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల అయ్యాయి. సీనియర్ ఇంటర్‌లో రమ్య 991 మార్కులు సాధించింది.




విజయకేతనం చూపుతున్న విద్యార్థులు, అధ్యాపక బృందం

విజయలక్ష్మి(987), ఫాతిమా సుమయా (986), నవనీద్ కృష్ణ (986), మానస (984), వినుత (983) మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రేష్మవి (435), కృష్ణ చైతన్య (430), నవనీత (430), అక్షర (429), ప్రజ్ఞ రెడ్డి (427) మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కీర్తిశ్రీ (465), షమీరా (465), ఇందువర్ధన్ రెడ్డి (464), నారాయణరెడ్డి (464), లోహిత్ రెడ్డి (463), నితిన్ (463), సతీష్‌రెడ్డి (462), వరుణ్ సందేశ్ (462), హరిప్రియ రెడ్డి (462), చంద్రపౌర్ణమి (462), ఎం.కావ్య (462), యశ్వంత్‌రెడ్డి (461), పూజితరెడ్డి (460), హేమంత్‌కుమార్ (460) ,రాకేష్ (460) మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తేజ జూనియర్ కళాశాల యాజమాన్యం అభినందించింది. శనివారం సాయంత్రం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్‌పర్సన్ ఉమాదేవి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన రెండేళ్లలోనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఇంతటి విజయాలకు సహకరించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సాయి చైతన్య, నేత్రవాణి ,కోఆర్డినేటర్స్ రాజశేఖర్ రెడ్డి, సోమశేఖరరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో అనంతపురం నగరంలోని గ్లోబల్ గర్ల్స్ జూనియర్ కాలేజీ అద్భుతమైన ఫలితాలను సాధించింది

### రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ఇయర్లో మూడు ర్యాంకు, సెకండ్ ఇయర్లో రెండో ర్యాంకు..



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం దృశ్యాలు

**అనంతపురం, ఏప్రిల్ 12, (ప్రభాత వార్త బ్యూరో)**



ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును, సెకండ్ ఇయర్ రాష్ట్రస్థాయి రెండో ర్యాంకును సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం ప్రకటించింది. ఫస్ట్ ఇయర్లో ప్రతి ఇద్దరిలో ఒకరికి 400 పైగా మార్కులు సాధించినట్లు, సెకండియర్ లో ప్రతి ఇద్దరిలో ఒకరు 900 కు పైగా మార్కులు సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. రాష్ట్రస్థాయిలో గ్లోబల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అసమానమైన ప్రతిభ కనపరిచారు. వివరాల్లోకెళ్తే ..జూనియర్ ఇంటర్ ఎంపీసీలో అష్టకల శ్రావణి 464మార్కులు, దూదేకుల అనూష 464మార్కులు, ముక్కర యామిని 464 మార్కులు, గొడ్డుమర్రి తనుశ్రీ 463 మార్కులు,బల్లారపు శాలిని 463మార్కులు,ఉలవల మేఘన 462 మార్కులు,జూటూరు సాయిసుధ461 మార్కులు,తుంపెర వైష్ణవి 460 మార్కులు,పొప్పూరి తేజస్విని 460 మార్కులు సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం వెల్లడించింది. జూనియర్ ఇంటర్ బైపీసీలో తపాల్ షరీఫా 433 మార్కులు, బండార్ పటేల్ యశస్విని 431 మార్కులు,సాకే పూజిత 430 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో గొల్లపల్లి ఆశ్రిత 989 మార్కులు,గొడ్డుమర్రి భవ్యశ్రీ 988 మార్కులు,ఉట్టార్కర్ స్పందన 988 మార్కులు,పులసాని సాయి భార్గవి 987 మార్కులు, బుక్కపట్నం అఫ్కరున్నీసా నాహియా 986 మార్కులు, మల్లి రెడ్డి గారి దివ్య శ్రీ 985 మార్కులు, పట్నం హమ్సిత 985 మార్కులు,పెనుగొండ్ల హారిక 981, జర్రిపోతుల సుస్మిత 980 మార్కులు,ఆది ఆంధ్రుల ప్రీతి 980 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో బలిజ విద్య శ్రీ సాయి 977 మార్కులు, బోటు మెర్సీ గ్లాండీ 977 మార్కులు, అంకిరెడ్డి యశ్వంతి రెడ్డి 976 మార్కులు ,కంపా అనూష 973 మార్కులు,మరువపల్లి కీర్తిన 971 మార్కులు సాధించినట్లు గ్లోబల్ యాజమాన్యం ప్రకటించింది.

# సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించండి

### హద్దు మీరితే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ వి.రత్న

**శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్12, ప్రభాతవార్త ప్రతినిధి:**

సోషల్ మీడియాను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉపయోగించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేస్తూ, సోషల్ మీడియా గ్రూపులలో హద్దులు మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా అసభ్యకరమైన పోస్టులు పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రెండు వర్గాల మధ్య రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినా వాటిని వైరల్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేవిధంగా పోస్టులు పెట్టి ప్రచారం చేస్తూ శాంతి భద్రత లకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నట్టు పోలీస్ శాఖ దృష్టికి వచ్చిందని, అలాంటి పోస్టులు పెట్టే వారిపై సైబర్ సెల్ నందు ప్రత్యేక సోషల్ మీడియా నిఘా విభాగం ను ఏర్పాటు చేశామని మరియు సదరు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# వాస్తవాలేంటో జిల్లా జడ్జికి అన్నీ తెలుసు

**మొదటిపేజి తరువాయి...** వచ్చేయమన్నారు. ఇప్పుడు జిల్లా జడ్జి ఇక్కడి నుంచి బదిలీ కాగానే వాస్తవాలు తెలుసుకోకుండా తనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు.తాను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేస్తున్న కాలంలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదన్నారు. నీతి, నిజాయితీగా పనిచేశానన్నారు. సహజంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంధించిన ఒక న్యాయవాదిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించుకోవడం జరుగుతుందన్నారు. ఇది ఎంతో కాలంగా నడుస్తోందన్నారు. ఇది కొత్త విషయం కాదని.. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉన్న రోజుల్లో ఎక్కడా పార్టీ కార్యక్రమాల్లో తాను పాల్గొనలేదన్నారు. ఎక్కడా రాజకీయ వ్యాఖ్యలు కూడా చేయలేదన్నారు. ఒక నిర్దిష్ట కాల వ్యవధి ప్రకారం పబ్లిక్ పాసిక్యూటర్ ఉంటారని.. అయితే తనను మార్చాలని ఫయాజ్ ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పుడు కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన న్యాయవాదులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉన్నారని గుర్తు చేశారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న తన మీద ఇలా రాజకీయ నిందలు, అవినీతి ఆరోపణలు చేయడం సరైనది కాదని... ఇప్పటివరకు పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లలో హయ్యస్ట్ కన్విన్షన్ పర్సంటేజ్ నాకే ఉందని అనంతపురం కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి వివరించారు..

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల

**మొదటిపేజి తరువాయి...**ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 19514 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 15632 మంది పాస్ కావడంతో 80 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లా 14వ స్థానంలో నిలిచిందని ఆర్ఐవో వెంకటరమణ నాయక్ తెలిపారు.

**రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తులు ఆహ్వానం :**

.ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల అయిన నేపథ్యంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఈనెల 13 నుండి 22వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆర్ఐవో తెలిపారు.

**మే 12 నుండి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు :**

మే 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. మే 28 నుండి జూన్ 1 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు ఫీజు ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు కళాశాలల్లోనే చెల్లించాలన్నారు.

**నాలుగేళ్ల ఫలితాలు ఇలా :**

2022 సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవవత్సరంలో 30356 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో 13878 మంది పాస్ కావడంతో 46 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 28110 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో 15441 మంది పాస్ కావడంతో 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2023లో ప్రథమలో 25249 మందికి గాను 14504 మంది పాస్ కావడంతో 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయలో 25126 మందికి గాను 16943 మంది పాస్ కావడంతో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2024 ప్రథమలో 21826 మందికి గాను 13115 మంది పాస్ కావడంతో 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయలో 15653 మందికి గాను 12210 మంది పాస్ కావడంతో 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2025లో ప్రథమలో 22824 మందికి గాను 14439 మంది పాస్ కావడంతో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయలో 19541 మందికి గాను 15632 మంది పాస్ కావడంతో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**మనమిత్ర నంబర్ ద్వారా వాట్సాప్‌కు ఫలితాలు :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మనమిత్ర వాటా ్సప్ నంబర్ 9552300009 ద్వారా ఇంటర్మీడియట్ ఫలితాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తమ తమ మొబైల్ ఫోన్లలోనే చూసుకున్నారు. పాస్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

**వంద శాతం ఉత్తీర్ణతకు ప్రణాళికలు : ఆర్ఐవో వెంకటరమణనాయక్**

అనంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 22824 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో 14439 మంది పాస్ కావడంతో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 19541 మంది పరీక్షలు రాస్తే అందులో 15632 కావడంతో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి మొదటి నుంచే ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకెళ్తాము.

# హరోంహర శంభో శంకర...

## కన్నులపండువగా మల్లేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం

### -వైభవంగా అక్కమహాదేవి జన్మదిన పూజా కార్యక్రమాలు

### -రథోత్సవంలో వేలాదిగా పాల్గొన్న భక్తజనం



ప్రత్యేక పూజలందుకున్న మల్లేశ్వరస్వామి

**ఉరవకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

పట్టణంలో వెలసిన ప్రసిద్ధ మల్లేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈనెల 10వ తేది శుద్ధ త్రయోదశి గురువారం నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం పూలు, అరటి గెలలతో ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథంలో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కొలువుదీర్చారు. రథం ముందు సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హరహర మహాదేవ శంభో శంఖరా..హరోం హర అంటూ భక్తులు స్వామివారిని స్మరిస్తూ రథాన్ని ముందుకు లాగారు. రథాన్ని ఆలయానికి సమీపంలోని జమ్మివృక్షం వద్దగల మంటపం వరకులాగి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తిరిగి యథాస్థానానికి చేర్చారు. రాత్రి అక్క మహాదేవి జన్మదిన పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు కొల్లి బసవరాజుస్వామి, కొల్లి హంపయ్యస్వామి, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



జనవాహిని నడుమ కొనసాగుతున్న మల్లేశ్వరుని బ్రహ్మరథోత్సవం



ఉత్సవమూర్తులను రథం వద్దకు తీసుకువస్తున్న దృశ్యం